శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మెడికవర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు21 ప్రభాతవార్త** నగరంలోని జాతీయ రహదారి మెడికవర్ హాస్పటల్ కూడలిలో ఫ్లైఓవర్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డి తెలిపారు. శుక్రవారం సిపియం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం అయిదు ఫ్లైఓవర్ వంతెనలకు ప్రయత్నించగా మూడు వంతెనలు మంజూరయ్యాయని వివరించారు. ట్రాఫిక్ తక్కువగా ఉందన్న కారణంగా ఈవంతెన పనులు మంజూరు కాలేదన్నారు. ప్రస్తుతం ట్రాఫిక్ పెరిగినందువల్ల నవంబరు నెలలో నిర్వహించే పార్లమెంటు సమావేశాల్లో ఈఅంశంపై చర్చించి వంతెన మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో విజయడెయిరీ చైర్మెన్ కొం డ్రెడ్డి రంగారెడ్డి, జడ్పీటిసి మల్లు సుధాకరరెడ్డి తదితర అధికారులు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీసైక్లింగ్ చర్యలు పటిష్టంగా అమలు చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రోజూ సేకరిస్తున్న చెత్తను పర్యావరణ రహితంగా రీసైక్లింగ్ జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ డి.హరిత పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. స్థానిక బోడిగాడి తోట డంపింగ్ యార్డులో జరుగుతున్న పారిశుధ్య రీసైక్లింగ్ పనులను కమిషనర్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని డివిజనుల నుంచి వ్యర్థాల సేకరణలో తడి, పొడి చెత్తలను విడివిడిగా సేకరించినప్పుడే సేంద్రీయ ఎరువుల తయారీ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక 52వ డివిజన్ సచివాలయాన్ని సందర్శించిన కమిషనర్ కార్యదర్శులు విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కార్యదర్శులంతా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షేక్ అస్మా, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే వైద్య సేవలు



**నెల్లూరు అక్టోబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** ఇంటి వద్దకే వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట కార్యక్రమాన్ని ప్రారంభించిందని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. శుక్రవారం నూతనంగా ఈ కార్యక్రమానికి సంబంధించి 104 వాహనాన్ని స్థానిక సంతపేటలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో జెండా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతూ సీఎం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చిందన్నారు. ఇందువల్ల గ్రామీణ ప్రాంతాల్లోనే స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయన్నారు. నడవలేని వారికి ఇంటి వద్దనే వైద్య సేవలు అందుతాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్, ఎఫ్‌పీసీ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ దయాకర్, డీఐఓ సెలీనాకుమారి, డెమో అధికారి శ్రీనివాసరావు, 104 డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పవన్, డాక్టర్ ప్రమోద్, హెచ్ఈ సునీత, సూపర్‌వైజర్లు శాస్త్రీ, శ్రీనివాసరావు, సంషుద్దీన్‌లు పాల్గొన్నారు.

## పెన్నానది ఉధృతికి నీట మునిగిన దేవాలయం - భక్తుల సహకారంతో శివలింగం క్షేమం





**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త** : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని పెన్నానది ప్రాంతంలో గతంలో ఆ ప్రాంతంలో ఈతకు వచ్చేవారంతా కలుసుకుని శివాలయం నిర్మించారు. నిత్యం అక్కడ పూజలు కూడా జరిగేవి. ఈ నేపథ్యంలో సోమశిల నుంచి భారీ స్థాయిలో నీరు విడుదల చేయడంతో ఆ ప్రాంతంలో నిర్మించిన దేవాలయం పూర్తిగా నదిలో కలిసిపోయి కొట్టుకుపోయింది. ఆ ప్రాంతానికి చెందిన వారు ముందుకు జాగ్రత్తగా శివలింగం, నంది, తదితర విగ్రహాలను భద్రపరిచారు. అక్కడనే వాటికి పూజా కార్య క్రమాలు నిర్వహించేలా ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నారు.

## ఎంఎల్‌సి ఓట్ల ప్రక్రియ వేగవంతం చేయండి



**బుచ్చి అక్టోబర్ 21 ప్రభాతవార్త** ఎంఎల్‌సి ఓట్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా బిజెపి అద్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ సూచించారు.బుచ్చిరెడ్డిపాళెంలోని ఆర్‌బిఆర్ హైరర్స్‌లో నగర అద వ్యక్షులు రామిశెట్టి మోహన్ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పనిచేయాలని సూచించారు.బిజెపి అభ్యర్దుల గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డు విస్తరణా కార్యక్రమం ఒక పద్దతి ప్రకారం కాకుండా ఇష్టాను సారంగా చేశారని ఇది సరైన విదానం కాదని అన్నారు.భవన యజమానులతో, అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించి చట్ట ప్రకారం పనులు ప్రారంబించాలని అన్నారు. తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి ఎన్నికల ఇంచార్జి కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూసిరాజు మాట్లాడుతు భారతదేశంలో యువత రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాన్ని ఏ పార్టీ అభివృద్ధి పథంలో నడిపిస్తుందో ఆపార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి ప్రధానకార్యదర్శి బి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు,మండల ప్రధానకార్యదర్శి గంగపట్నం శ్రీనివాస్‌తేజా, కనిసిరి శీనయ్య, గోళ్ల నరసింహులు, మండల ఉపాధ్యాక్షులు సందలనాగేశ్వరరావు, బిజెవైఎం మండలాద్యక్షులు గోలి సురేంద్ర, నాగసాత తిరుపతయ్య, జి వంశీకృష్ణ, అఖిల్, మునగపాటి లక్ష్మయ్య, కోణం శ్రీనివాసులు, శక్తి కమీటి ప్రముఖులు,బూత్ కమీటి అద్యక్షులు పాల్గొన్నారు. రెండోవసారి జిల్లా బిజెపి అద్యక్షులుగా ఎంపికైన గుండ్లపల్లి భరత్‌కుమార్‌ని మండల నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.

# ప్రజలు సంతోషంగా జీవించాలంటే శాంతిభద్రతలు పటిష్టంగా ఉండాలి







**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** సమాజంలో ప్రజలు సంతోషంతో జీవించాలంటే శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే అది సాధ్యమవుతుందని, శాంతిభద్రతల పరిరక్షణలో అశువులు బాసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, జిల్లా ఎస్పీ సి.హెచ్.విజయరావు, అడిషినల్ ఎస్పీలు చౌడేశ్వరి, హిమవతి, శ్రీలక్ష్మీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని పోలీసు అమరవీరుల స్మారక స్తూపం వద్ద పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో దేశ రక్షణ దళాలు ధీటుగా ఎదుర్కొని పోరాడి ప్రాణాలను కోల్పోయారని, వారి ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, జిల్లాల్లో ప్రతి ఏటా అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమాజ రక్షణ కొరకు శాంతి భద్రత పరిరక్షణలో పోలీసు సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ విధులు నిర్వర్తించడం వలనే సమాజంలోని ప్రజలు నేడు ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వారి త్యాగనిరతిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పోలీసుల త్యాగాలు అమోఘమైందని, పోలీసులు లేని సమాజాన్ని ఎవరూ ఏ మాత్రం ఊహించలేరని, ఏ వ్యవస్థ అయినా సాఫీగా నడవాలంటే పాత్ర ఎంతో కీలకమన్నారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నదని, 24 గంటలు ఉద్యోగం ఒక్క పోలీసుకు మాత్రమేనన్నారు. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో పోలీసులకు పని ఒత్తిడి తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడంతో పాటు వారి సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. 6511 పోలీసు పోస్టుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని మంత్రి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ పోలీసు లేని సమాజం లేదని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారన్నారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రాణాలను పణంగా పెట్టి శాంతిభద్రతల కర్తవ్య నిర్వహణ కోసం పోలీసు చేసే త్యాగానికి గౌరవం చూపించడం, వారి త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. జిల్లా ఎస్పీ సి.హెచ్.విజయరావు మాట్లాడుతూ అంతర్గత భద్రతల పరిరోణ నిర్వహణలో పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వర్తించడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసు సిబ్బంది ప్రాణ త్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన దేశంలో ఈ సంవత్సరం శాంతి భద్రతలో నిమగ్నమై విధి నిర్వహణలో 264 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, అందులో మన రాష్ట్రానికి చెందిన 8 మంది ఉన్నారని ఎస్పీ తెలిపారు. గత సంవత్సరం వరదల సమయంలో ఇద్దరి ప్రజల ప్రాణాలను కాపాడుతూ విధి నిర్వహణలో ఒక ఎస్‌డిఆర్‌ఎఫ్ కానిస్టేబుల్ మరణించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం 13 మంది పోలీసులు మరణించడం జరిగిందని, ఆ మృతి వీరులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులు అర్పిద్దాం అని ఎస్పీ తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 264 మంది పోలీసు సిబ్బంది పేర్లను అడిషినల్ స్పీ శ్రీనివాసరావు చదివి వినిపించారు. అనంతరం జిల్లాలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జ్ఞాపికలను అందజేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఆర్టీసి డిపో నుండి ఎఎస్‌పేటకు ప్రత్యేక బస్సులు



**కావలి, అక్టోబరు 21 ప్రభాతవార్త** అత్యంత పవిత్రంగా, వైభవోపేతంగా జరిగే ఎఎస్‌పేట దర్గా గంధ మహోత్సవాలకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్ధం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఆర్టీసి బస్సులలో కావలి నుండి ఎఎస్‌పేటకు సాధారణ చార్జీ 75 రూపాయలు, కలిగిరి నుండి ఎఎస్‌పేటకు 45 రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం, ఆదివారం కావలి డిపోలో ఉదయం 8 గంటల నుండి ఎఎస్‌పేటకు ప్రతి రెండు గంటలకు ఒక బస్సు, అలాగే కలిగిరి నుండి ఎఎస్‌పేటకు ప్రతి గంటకు ఒక బస్సు బయలుదేరుతుందని తెలిపారు. యాత్రికులు, భక్తులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## కార్మికుల ఆందోళనతో దిగివచ్చిన మున్సిపల్ కమిషనర్




**కావలి రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త** పారిశుధ్య కార్మికుల్ని తొలగించారని గత రెండు రోజులుగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన ఆందోళనతో మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి దిగివచ్చి కార్మికులను పనిలో పెట్టుకుంటానని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ఆందోళన విరమించారు. తొలగించిన కార్మికులను పనిలో పెట్టుకోవాలని కార్మికులు శుక్రవారం ఏరియా వైద్యశాల వద్ద నుండి మున్సిపల్ కార్యాలయం వరకు పెద్దఎత్తున ప్రదర్శన నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు పనులలో రకరకాలుగా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం, కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం మానుకోవాలన్నారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే పెద్దఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.రమణ, యర్రంశెట్టి కృష్ణమోహన్, పి.పెంచల నరసింహం,యూనియన్ నాయకులు ఎస్.ఆనందరావు, టి.మాలకొండయ్య, వై.రవి, యం.పోలయ్య, కె.ఏసు, జేమ్స్, మహిళా నాయకులు చిన్నమ్మ, నారాయణమ్మ, రాజ్యలక్ష్మిలతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## సమన్వయంతో కార్తీకమాసం వేడుకలు



**నెల్లూరు అక్టోబరు 21 ప్రభాతవార్త-హరనాధపురం** నెల్లూరు నగరంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం వేడుకలు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన కార్తీకమాసం వేడుకలకు సంబంధించి మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో దేవాదాయ-ధర్మాదాయశాఖ, రెవెన్యూశాఖ, పోలీస్‌శాఖ తదితరులతోపాటు ఆలయ పాలకవర్గ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కార్తీకమాసానికి సంబందించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలన్నారు. ఆయాశాఖల అధికారులు-ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి వేడుకలు ఘనంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కార్తీకమాస వేడుకలకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్‌డిఓ మలోల, నగర డిఎస్పీ అబ్దుల్‌సుభాన్, జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఆలయ పాలకవర్గ చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ ఖలీల్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్వోపై రైతు దాడి

**బిట్రగుంట, అక్టోబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండలం తాళ్ళూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం విధి నిర్వహణలో వున్న గ్రామ రెవెన్యూ అధికారిణి రావూరి దొరసానిపై కొడవలూరు మండలం నార్తురాజుపాళెంకు చెందిన బయ్యా రాణి శ్రీనివాస యాదవ్ దాడి చేశాడని బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో విఆర్వో ఫిర్యాదు చేసింది. బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్య కథనం మేరకు గ్రామ రెవెన్యూ అధికారిణిని పాసు పుస్తకం కోసం ప్రశ్నించగా ఎమ్మార్వో పరిధిలో వుందని తెలియజేసినప్పటికీ తన చెంప మీద ఆయన కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి



**కొడవలూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలు మరియు గ్రామ ఆరోగ్య సంరక్షణ కేంద్రాల భవనాలు నిర్మాణాలపై ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సర్పంచ్‌లతో, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పంచాయితీ సిఇఓ బి. చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ సచివాలయ భవనాలు, 16 రైతు భరోసా కేంద్రాల భవనాలు మరియు 14 గ్రామ ఆరోగ్య సంరక్షణ కేంద్రాల భవనాలు నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ భవననిర్మాణాలలో ఉన్నటువంటి పలు సమస్యలకు తగు సూచనలు, సలహాలు అధికారులకు, నాయకులకు ఇవ్వడం జరిగిది. భవణనిర్మాణాలను డిసెంబర్ 31 వ పూర్తి చేయాలని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న భవనాల పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఎఇలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, పిఆర్‌డీఇ గౌతమ్, తహసీల్ధారు రమాదేవి, ఎఇలు తాతారావు, శ్రీనివాసులురావు, వైకాపా మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, గ్రామ సర్పంచ్‌లు, స్థానిక వైకాపా నాయకులు నల్లావుల శ్రీనివాసులురెడ్డి, ఇసనాక సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడిషినల్ డిఎంఅండ్‌హెచ్ఓ ప్రత్యేక ప్రార్థనలు



**అనంతసాగరం, అక్టోబర్21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో రెండవరోజు గంథమహోత్సవంలో భాగంగా శుక్రవారం అడిషినల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జి.వెంకటప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా దర్గా పీఠాధిపతులు హజరత్ సయ్యద్‌షా సానిసాహెబ్ ఘనస్వాగతం పలికారు. సమాదుల వద్ద ప్రార్థనలు చేసి గంధాన్ని అడిషినల్ డిఎంఅండ్‌హెచ్ఓకు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో దర్గా కమిటీ చైర్మెన్ ఎస్.కె.మీరన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

**గుడ్లూరు, అక్టోబర్21, ప్రభాతవార్త:** ఇసుక అక్రమ తవ్వకాలు గత మూడేళ్ళుగా యదేచ్ఛగా వైసీపి నేతలు సాగిస్తున్నారని టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. వందలాది టన్నులను ఈ పాటికే రవాణా చేసి విక్రయించి సొమ్ము చేసుకున్నారని ఆయన మండిపడ్డారు. శుక్రవారం గుడ్లూరు మండలం గుండ్లపాలెం మన్నేరు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఇటీవల ఇక్కడ నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నారు. ఇది తెలుసుకున్న ఇన్‌చార్జి నాగే శ్వరరావు బృందం అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు ఇక్కడి నుంచి 50ట్రిప్పులు పైగా ఎత్తుకుని వెళ్తున్నారి చెప్పారు. వైసీపి నేతలు అక్రమంగా తవ్వి మన్నేరు ఇసుకను అమ్ముకుంటు న్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే సహకారంతోనే ఇసుక వ్యాపారం జరుగుతుందని ఆయన విమర్శించారు. నియోజక వర్గంలో వైసీపి నేతలకు ఇసుక, గులక రవాణా ఆదాయ వనరులుగా మార్చుకున్నారని ఆయన చెప్పారు. గ్రామస్తులతో మాట్లాడారు. ఆయన వెంట నియోజకవర్గ పరిశీలకుడు పొదిలి శ్రీనివాసరావు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోచిపాతల మోషే, మండలపార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, స్థానిక తెలుగుదేశం నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించండి

**కందుకూరు, అక్టోబర్21, ప్రభాతవార్త:** రాబోయే శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని సీనినటుడు, హిందూపురం శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యావంతులు, ఉద్యోగులు ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్ధికి ఓట్లు వేసి గెలిపిస్తే మీకు జరుగుతున్న అన్యాయాని న్ ఎదిరించవచ్చునని చెప్పారు. శుక్రవారం తూర్పు రాయలసీమ పట్టుభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ బాలకృష్ణను కలిసారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ వీడియో ద్వారా తన సందేశాన్ని పంపారు. శ్రీకాంత్‌ను గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## క్రాకర్స్ అమ్మకాలకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి



కందుకూరు, అక్టోబర్21, ప్రభాతవార్త: కందుకూరు పట్టణంలో దీపావళి సందర్భంగా విక్రయించే క్రాకర్స్ అమ్మకాలకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్ శోభిత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణపరిధిలో ఉన్న మైదాన ప్రాంతాన్నిఅధికారులతో కలిసి పరిశీలించారు. అమ్మకాలకు కావాల్సిన ఏర్పాట్లు, విక్రయదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆమె సందర్శించడం జరిగింది. అనుమతి తీసుకున్న విక్రయదారులు నిబంధనలు పాటించాలని సూచించారు. సబ్‌కలెక్టర్ వెంట డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు, ఎస్సైలు, తహశీల్దార్ సీతారామయ్య, మున్సిపల్ కమీషనర్ మనోహర్ తదితరులు ఉన్నారు.

## టిడిపి నేతలను కలిసిన పరిశీలకుడు

**కందుకూరు టౌన్, అక్టోబర్21, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు పొదిలి శ్రీనివాసరావు పలువురు టిడిపి నేతలతో సమావేశమైయ్యారు. ఇన్‌చార్జి నాగేశ్వరరావుతో కలిసి గుడ్లూరు మండలంలో పర్యటించారు. అనంతరం శుక్రవారం సాయంత్రంవేళ టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ నేతలు, కార్యకర్తలతో ప్రత్యేకంగా మాట్లాడారు.

## గుండ్లపాలెంలో అక్రమ రవాణా లేదు

**కందుకూరు టౌన్, అక్టోబర్21, ప్రభాతవార్త:** గుడ్లూరు మండలం గుండ్లపాలెం మన్నేరులో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు టిడిపి నేతలు ఆరోపించడం అవివేకమని ఎంపీపీ పి.రమేష్, జడ్పీటీసీ సభ్యుడు బూసిరెడ్డి, ఆ పార్టీ కన్వినర్లు రమణయ్య, కృష్ణాయాదవ్ తదితరులు అన్నారు. సర్వే 178-1లో 11సెంట్లు భూమి ఉందని, అది రామచంద్రారెడ్డిది అని చెప్పారు. ఆ భూమి ఇసుకమేట వేయడంతో ఆయన తొలగిస్తున్నారని వివరించారు. అయితే టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అవగాహన లేకుండా ఎమ్మెల్యేపై ఆరోపించడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. తప్పుడు ప్రచారం మానుకోవాలని వారు కోరారు.

## వవ్వేరులో ప్యామీలి ట్రయల్‌రన్ ప్రారంబించిన చైర్‌పర్సన్




**బుచ్చి అక్టోబర్ 21 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని వవ్వేరులో నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సు ప్రజ, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి ప్యామీలి ట్రయల్ రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, కంఠా అనంతమ్మ, మోర్ల జయంతి, వైసిపి నాయకులు కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, వైసిపి మహిళా నాయకురాలు బట్టా ప్రవళిక, డాక్టర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరుల దినోత్సవం

**మర్రిపాడు, అక్టోబర్21, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం కంపసముద్రం ఎస్సీ కాలనీలో స్థానికుడైన కిరణ్ పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి మర్రిపాడు ఎస్ఐ రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విధి నిర్వహణ అత్యంత శ్రమతో



కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు పరిమితమైంది కాదు. ఎండా, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తుంటామని, పోలీసులు లేని సమాజాన్ని చూడలేమన్నారు. కంపసముద్ర వాసి కిరణ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలను, సంపన్నుల నుంచి సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరికి రక్షణకవచంలా ఉండేది పోలీసులని, శత్రువుల నుంచి ప్రజలను కాపాడి భద్రతకు భరోసా ఇచ్చేది సంరక్షించేంది పోలీసులన్నారు. సంఘవిద్రోహ శక్తులతో పోరాడి విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకునేందుకు పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామన్నారు.

## చంద్రబాబును కలిసిన బొల్లినేని రామారావు



**ఉదయగిరి అక్టోబర్ 21 ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా బొల్లినేని వెంకటరామారావు పోటీ చేయడం ఖాయమని మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న తెలిపారు. శుక్రవారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు నివాసంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొల్లినేని వెంకటరామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్, సభ్యత్వ నమోదు, బాదుడే-బాదుడు అంశాలపై సమీక్షించారని నియోజకర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాల పనితీరుపై నారాచంద్రబాబునాయుడు సంతృప్తి వ్యక్తం చేసి కార్యక్రమాలు వేగవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గ విషయాలపై సుధీర్ఘ చర్చచేసిన జాతీయ అధ్యక్షులు వారిపై ఉన్న అపారనమ్మకమే నిదర్శనమని జరగబోయే ఎన్నికలలో ఉదయగిరి నియోజవకర్గం నుండి శాసనసభ్యుడుగా బొల్లినేని రామారావు, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

## సిఐటియు మహాసభను జయప్రదం చేయండి



**ఉదయగిరి అక్టోబర్ 21 ప్రభాతవార్త:** సిఐటియు మండల మూడో మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఇ తిరపతయ్య, గడ్డం నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అన్ని రంగాల కార్మిక సమస్యలపై అను నిత్యం పోరాడే అతిపెద్ద యూనియన్ సిఐటియు అని పేర్కున్నారు. కార్మిక సంఘ నాయకులు ఆదివారం బాలాజి నగర్‌లోని క్రీసెంట్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జరిగే మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. మండలంలో వివిధ రంగాల కార్మికులకు అండగా నిలుస్తు వారి హక్కుల కోసం పోరాడతు మెట్ట ప్రాంత మండలాలలో యువకుల వలసలు అరికట్టి వారి ఉపాధీ కోసం ఈ ప్రాంతాలలో ప్యాక్టరీలు నేర్మించాలని డిమాండ్ చేస్తు పోరాడుతుందని అన్నారు. ప్రతి ఒక్క అనుబంధ కార్మిక సంఘం కార్యకర్తలు కార్మికులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పసుపులేటి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు బస్సు పాసులు పంపిణీ




**కావలి రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ఆర్థిక సహకారంతో పేద విద్యార్థులకు ఉచితంగా ఆర్టీసి బస్సు పాసులు పంపిణీ చేశారు. కావలిలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం 200 మంది పేద విద్యార్థులకు లక్షా 20 వేల రూపాయలతో బస్సు పాసులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, పేదలకు పసుపులేటి సుధాకర్ సహకారం ఎల్లవేళలా వుంటుందన్నారు. గతంలో పాతబిట్రగుంట హైస్కూలులో కోటి రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను సుధాకర్ దంపతులు ఆధునీకరించారన్నారు. ఆర్టీసి అధికారుల విజ్ఞప్తి మేరకు ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు బస్సు పాసులు అందజేస్తున్నారన్నారు. కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ విజ్ఞప్తి మేరకు బస్సు పాసులను పేద విద్యార్థులకు అందించేందుకు పసుపులేటి సుధాకర్ దంపతులు ఆర్థిక సహకారం అందిస్తున్నారన్నారు. అలాగే బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యాల కల్పనకు కూడా వారు ముందుకు వస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ఆర్టీసి ప్రతినిధులు యం.రామకృష్ణ, డి.రవిప్రకాష్, ఎస్.కె.మస్తాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవినీతికి నిలువెత్తు నిదర్శనం అనిల్‌కుమార్



**నెల్లూరు అక్టోబర్ 21, ప్రభాతవార్త-వైద్యం:** అవినీతి చేయడంలో మాజీమంత్రి అనిల్‌కుమార్ దిట్టని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బార్ల వద్ద డబ్బులు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా అనిల్ అని సవాల్ చేశాడు. మంత్రిగా ఉన్న సమయంలో దండకాలు తప్ప నగరాన్ని అభివృద్ధి చేసిన దాఖలాలే లేవన్నారు. బార్లలో అవినీతి జరగలేదని అనిల్ నువ్వు ప్రమాణం చెయ్యగలవాని సూటిగా కోటంరెడ్డి ప్రశ్నించాడు. టీడీపీ హయాంలో చేసిన పనులను తాము చేసినట్లుగా అనిల్‌కి సిగ్గు అనిపించడం లేదాన్నారు. అనీల్ అవినీతిని బయటపెట్టేంత వరకు టీడీపీ అధికారంలోకి వచ్చే వరకు తాను నిరంతరం పోరాడుతూనే ఉంటానని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి టీడీపీ వస్తుందనే ఆలోచనతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆపేశారని ఆయన మండిపడ్డారు. మూడేళ్ళుగా మంత్రిగా ఉన్న సమయంలో ఏమి పీకావని తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. నువ్వు మీ బాబాయ్ ఎందుకు కొట్టుకున్నారో ప్రజలకు చెప్పే దమ్ము నీకుందాని ప్రశ్నించాడు. నగరంలో రోడ్లును సరిచేయలేని నువ్వు అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కప్పిర.శ్రీనివాసులు, పిట్టి.సత్యానాగేశ్వరరావు, కువ్వారపు.బాలాజీ, అజయ్‌రెడ్డి, కె.సుధాకర్, ఖదీర్‌బాషా, ప్రవీణ్, సుధాకర్‌రాజు, సుజన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**కావలి రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** మోటార్‌బైక్‌పై వెళుతూ మహిళ మెడలో చైన్ స్నాచింగ్ చేసిన ఇద్దరు వ్యక్తులను కావలి రెండవ పట్టణ ఎస్ఐ మాల్యాద్రి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాల్యాద్రి మాట్లాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు కావలి ఇన్‌చార్జ్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో కావలి టు టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎ.సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ మాల్యాద్రి, సిబ్బంది రాజబాబు, రియాజ్, రసూల్, ప్రేమ్‌లతో కలిసి కావలి ముసునూరు క్రాస్‌రోడ్డులో పమిడి కాలేజి వద్ద ఇద్దరు వ్యక్తులను విచారించడం జరిగిందని తెలిపారు. వారు చెడు వ్యసనాలకు అలవాటు పడి అధిక డబ్బులు సంపాదించడం కోసం ఒంటరిగా వెళ్లే మహిళల మెడలలోని బంగారు గొలుసులు లాక్కొని వెళ్లి అమ్ముకొని వ్యసనాలు, జల్సాలు తీర్చుకునే వారని తెలిపారు. ఈ నెల 18వ తేది ఉదయం కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద వెళ్తున్న మహిళ మెడలోని చైన్‌ను లాక్కొని వెళ్లి రెండు రోజులుగా కనపడకుండా తిరుగుతున్నారన్నారు. శుక్రవారం టివిఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై కావలికి వస్తుండగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు ఒకటిన్నర సవర్ల చైన్‌ను, టివిఎస్ ఎక్స్‌ఎల్ మోటార్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు పంపడం జరిగిందని తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం



**సీతారామపురం, అక్టోబర్21, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో వుండి వారి సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఉదయగిరి ఎం.ఎల్.ఎ మేకపాటి.చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గుంటుపల్లి పంచాయతీలో జరిగిన గడప, గడప కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో వుంటే ప్రజలకు ఇంకా మేలుజరుగుతుందన్నారు .ఏవ్యక్తి వచ్చినాసరే వరికి చేయగలిగినంత మేలు చేసిపంపిస్తున్నామన్నారు. అనంతరం గందంవారిపల్లెలో నూతనంగా నిర్మించిన సచివాలయం ఆర్.బి.కెలను ఆయన ప్రారంబించారు. ఈకార్యక్రమంలో ప్రచారకార్యదర్శి శాంతికుమారి, ఎం.పి.పి చింతంరెడ్డి పద్మావతి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మరియు గుంటుపల్లి సర్పంచ్ చప్పిడి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ షాజియా, ఎం.ఇ.ఒ మస్తాన్‌వలి, స్తానిక వై.సి.పి నేతలురామ్మోహన్‌రెడ్డి, రామచంద్రయ్య, వెంకటరెడ్డి, సిద్దయ్య, ఎం.పి.టి.సి అక్కీకాంతమ్మ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నవంబరు 3న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**కావలి రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** నవంబరు 3వ తేది చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. కావలి సిపియం కార్యాలయంలో శుక్రవారం గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో డివైఎఫ్ఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి యం.రమణ మాట్లాడారు. నవంబరు 3వ తేది చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదే రోజు వేర్‌ఇస్‌మై జాబ్ మోదీ అంటూ జంతర్ మంతర్ వద్ద ధర్నా వుంటుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోడీ 8 సంవత్సరాలకు 16 కోట్లు ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు అప్పుగా వున్నారన్నారు. యువతకు బాగా ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా వున్న 9 లక్షల 75 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. జిల్లా విభజన అనంతరం జిల్లాకు మిగిలిన ఏకైక జెన్కోను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటు అని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. పరిశ్రమల్లో పనిచేసే యువతీ యువకులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీలు, రామాయపట్నం పోర్టు పనులు వేగవంతం చేయాలన్నారు. జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలన్నారు. కావలి పట్టణంలో ఆగిపోయి వున్న పెద్దపవని బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. అధ్వానంగా వున్న రోడ్లను బాగు చేయాలన్నారు. కావలి పట్టణ చిరకాల కోరిక మినీ స్టేడియం వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పెంచల నరసింహ, వై.కృష్ణమోహన్, నాయకులు ఏసు, పోలయ్య, బాబు, పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**ఆత్మకూరు, అక్టోబర్21, ప్రభాతవార్త:** ఆత్మకూరు రూరల్ మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మండలాధ్యక్షులు కేతా వేణుగోపాల్‌రెడ్డి కోరారు. ఆత్మకూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మండల సమావేశం నిర్వహించారు. మండలంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సచివాలయం, ఆర్‌బికె, రైతు భరోసా , విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తికాని గ్రామాల్లో వెంటనే పూర్తి చేయాలన్నారు . గ్రామాల్లోని ప్రధాన సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ,మండల స్థాయి అధికారుల దృష్టికి తెచ్చేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవచూపాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఓ శ్రీనివాసులు అజెండాలో పేర్కొన్న అంశాలపై శాఖలవారీగా తమ నివేదికలను సభ ముందుంచారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పథకాల అమలుకు , నిర్వహణకు మండల స్థాయి అధికారులు చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈసమావేశంలో జడ్పీటిసి సభ్యులు పెమ్మసాని లక్ష్మీప్రసన్న, మండల ఉపాధ్యక్షులు , మండలంలోని పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మానుగుంట సహకారంతో జూనియర్ కళాశాల విద్యార్థులకు పౌష్టికాహారం

**ఉలవపాడు, అక్టోబరు 21, ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉలవపాడు నందు కుందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రోద్భలంతో నడుస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి వారం ఒక రోజు విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారం అయిన కోడిమాంసం పెట్టమని దానికి ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే తెలపటం జరిగింది. కావున గత వారం నుండి కళాశాలలో విద్యార్థులకు చికెన్ పెదుతున్నామని ప్రిన్సిపాల్ సయ్యద్ జిలానిభాషా తెలిపారు. అదే విధంగా మధ్యాహ్న భోజన పథకంలో సహాయం అదిస్తున్న హ్యాచరీ యజమానులకు, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఐఎంఎఫ్ ప్రత్యేక శిక్షణ




**తోటపల్లిగూడూరు, అక్టోబరు 21 ప్రభాతవార్త:** విద్యార్థులలో సృజనాత్మకశక్తిని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ఉపాధ్యాయులకు ఐఎంఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు టాటా సంస్థ శిక్షణా బోధకులు పావని దర్శన్ జహరుల్లాలు పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోడూరు బాలికల గురుకుల కళాశాలలో గురు, శుక్రవారాలు రెండు రోజులు మూడు జిల్లాలు కర్నూలు, ప్రకాశం, నెల్లూరుకు చెందిన 24 మంది గణితం సైన్సు పాఠ్యాంశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా బోధనా శిక్షకులు మాట్లాడుతూ ఈశిక్షణ ద్వారా విద్యార్థులలో ఇమిడి ఉన్న కొత్త ఆలోచనలను వెలికి తీసు ప్రతిభను పెంపొందించే విధంగా నిర్మాణం చేయాలన్న ఆలోచనగా వారు తెలిపారు. ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ఎస్తేరమ్మ, ప్రేమావది శిక్షణాబోధకులు మూడు జిల్లాల గణితం, సైన్సు ఉపాధ్యాయకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా వృద్ధులకు,చిన్నారులకు ఆర్థిక సహాయం



**ఇందుకూరుపేట అక్టోబర్ 21 ప్రభాతవార్త** వృద్దులకు ,చిన్నారులకు ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అందజేశారు. మండలంలోని జెజెపేట గ్రామంలో వర్దిరోహిత్ యొక్క తల్లిదండ్రులు మృతి చెందడంతో ఆర్దిక ఇబ్బందుల విషయం తెలుసుకొని నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు ద్వారా రోహిత్‌కి 25 వేలు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో 18 సంవత్సరాలు వచ్చే వరకు ఫిక్సెడ్ డిపాజిట్ చేయించి ఆపత్రాలు రోహిత్ నానమ్మకు అందజేశారు. అలాగే మరో ఇద్దరు చిన్నారులకు 85 వేలు అందజేశారు.అదే గ్రామంలో వృద్దురాలు అయిన గుమ్మడి మీనమ్మకు ఇంటి మరమ్మత్తులకోసం 10 వేల రూపాయాలు ఆర్ది సహాయాన్ని అందించారు.ఈకార ్యక్రమంలో డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, బట్టేపాటి నరేంద్రరెడ్డి, స్దానిక నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## నేరస్తులతో కుమ్మకైన సియం జగన్ వెంటనే రాజీనామా చేయాలి



**కావలి, అక్టోబరు 21 ప్రభాతవార్త** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నేరస్తులతో కుమ్మకైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు డిమాండ్ చేశారు. కావలి టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాలేపాటి తనదైన శైలిలో సియంపై విరుచుకుపడుతూ మాట్లాడారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును వేరే రాష్ట్రాలకు మార్చాలన్న పరిణామాలపై ఆయన మండిపడ్డారు. హత్య జరిగి 43 నెలలు కావస్తున్నా ఇంత వరకు నిందితులను పట్టుకోలేకపోవడం జగన్‌రెడ్డి ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. ఈ హత్య కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి సహకరించకపోవడం సిగ్గు చేటైన విషయమన్నారు. సిబిఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటీషన్‌ను జగన్‌రెడ్డి వెనక్కి తీసుకోవడం పట్ల ఆయన ప్రమేయం వున్నట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో అసలు ముద్దాయిల్ని కాపాడుతున్నది అదృశ్య శక్తి జగన్‌రెడ్డి కాదా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నో అనుమానాలు వున్న ఈ హత్య కేసులో అన్ని కోణాలు జగన్‌రెడ్డివైపే చూపిస్తున్నాయన్నారు. హత్య కేసు విచారణ ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగితే కేసు కొలిక్కి రాదని అందుచేత హత్య సూత్రదారులు బయటపడాలని న్యాయ స్థానం వ్యాఖ్యానించడం పట్ల సియం కుర్చీలో జగన్ అనర్హుడని దుయ్యబట్టారు. గొడ్డలి వేటును గుండె పోటుగా విజయసాయిరెడ్డితో చెప్పించారని ఈ హత్యకేసు విచారణ నత్తనడకన సాగడానికి ముమ్మాటికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డే కారణమని ఆయన ఆరోపించారు. ఏ మాత్రం నైతిక విలువలు వున్నా జగన్‌రెడ్డి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని మాలేపాటి డిమాండ్ చేశారు. సొంత చిన్నాన్న హత్య కేసే నీరుగారుస్తున్న ఈ ముఖ్యమంత్రి రాష్ట్రంలో న్యాయాన్ని ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు.ఈ సమావేశంలో టిడిపి కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, టిడిపి నేతలు దావులూరి దేవకుమార్, పఠాన్ హనీఫ్, కోట రమేష్, షేక్ రఫి అహ్మద్, బూచి రవిగోపాల్, అబ్దుల్ రహీం, చిట్టాబత్తిన మాల్యాద్రి, సూర్యప్రకాష్, ఎన్.శాంతకుమార్, అమరజ్యోతి, పసుపులేటి పద్మ, మంచాల ప్రసాద్,వర్దినేని వెంకటేశ్వర్లనాయుడు, గొట్టిపాటిరాము, తదితర నేతలు పాల్గొని జగన్ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు.

## చక్కా మృతికి బీద,మాలేపాటి సంతాపం

**కావలి, అక్టోబరు 21 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు చక్కా నరసింహం అనారోగ్యంతో మరణించడం ఎంతో బాధాకరమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు తెలిపారు. కౌన్సిలర్‌గా, పార్టీ పట్టణ అధ్యక్షులుగా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా తదితర పదవులను అలంకరించి ఆ పదవులకు వన్నెతెచ్చి టిడిపి పార్టీ అభివృద్ధికి ఎంతో సేవ చేశారని తెలిపారు. ఆయన మృతి టిడిపి పార్టీకి తీరని లోటు అని తెలిపారు. చక్కా నరసింహం పవిత్ర ఆత్మకు శాంతికలగాలని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని బీద రవిచంద్ర, మాలేపాటిలు తెలిపారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకు అప్లికేషన్లను స్వీకరించాలి



**కావలి, అక్టోబరు 21 ప్రభాతవార్త** ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకు తెచ్చిన అప్లికేషన్లను స్వీకరించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. శుక్రవారం టిడిపి నేతలతో మాలేపాటి ఆర్డీవో కార్యాలయంలోని ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అన్ని కార్యాలయాలలో ఓటర్ల నమోదుకు అప్లికేషన్లు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు కల్గించవద్దని ఆయన కోరారు. ఓటు నమోదుకు అప్లికేషన్లు తీసుకునే విధంగా చర్యలు చేపడతానని ఆర్డీవో మాలేపాటికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, టిడిపి నేతలు దావులూరి దేవకుమార్, పఠాన్ హనీఫ్, కోట రమేష్, షేక్ రఫి అహ్మద్, బూచి రవిగోపాల్, అబ్దుల్ రహీం, చిట్టాబత్తిన మాల్యాద్రి, సూర్యప్రకాష్, ఎన్. శాంతకుమార్, అమరజ్యోతి, పసుపులేటి పద్మ, మంచాల ప్రసాద్, వర్దినేని వెంకటేశ్వర్లనాయుడు, గొట్టిపాటి రాము, తదితర నేతలు పాల్గొన్నారు.

## అర్చకుల సమస్యల పరిష్కారానికై గ్రీవెన్స్‌డే



**నెల్లూరు అక్టోబరు 21 ప్రభాతవార్త-హరనాధపురం** జిల్లాలో పనిచేస్తున్న అర్చకులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై ప్రతి సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు దేవాదాయ-ధర్మాదాయశాఖాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరులోని జిల్లా దేవాదాయశాఖాధికారి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్న ఆయన జిల్లాలోని అర్చకులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## సాగునీటిని విడుదల-చేయండి

**జలదంకి, అక్టోబర్21, ప్రభాతవార్తః** సోమశిల జలాలను కావలి కాలువద్వారా మండలంలోని కాలువలకు విడుదల చేయిలని రైతాంగం అదికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రస్తుతం నారుమడులు పోసేందుకు సమయం అసన్నమై జలాలకై ఎదురుచూపులు చూస్తున్నామనిమని అంటున్నారు.ఇప్పటికే కయ్యలు సిద్దంచేసి విత్తనాలతో ఎపుడెపుడా అంటూ కళ్ళలో వత్తులు పెట్టుకొని చూస్తున్నామని వారు చెపుతున్నారు.చినక్రాక బ్యాలన్సింగ్ రిజర్వాయర్ నుంచి క్రిందబాగాల గ్రామాలలో వున్నటువంటి అనుబందకాలువలైన గౌరవరం, బ్రాహ్మణక్రాక,హనుమకొండపాళెం మేజర్‌కాలువలకింద నార్లు పోసేందుకు నీటికై ఎపుడెపుడా అని ఎదురు చూపులతో వేచివున్నామని వారు చెపుతున్నారు.కొన్ని గ్రామాలలో బోరుబావుల కింద అక్కడక్కడా నార్లు పోశారని,కాలువల క్రిందకూడాతాము పోయకపోతే అదును దాటుతుందని వారు ఆవేదనవ్యక్తం చేస్తున్నార .కావున అధికారులు దీనిని గుర్తించి నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని కర్షకులు కోరుచున్నారు.

## విధులకు డుమ్మాకొడితే సహించేదిలేదు



**వరికుంటపాడు, అక్టోబర్21, ప్రభాతవార్తః** సచివాలయ సిబ్బంది తమ ఇస్టానుసారంగా వ్యవహరిస్తూ విధులకు డుమ్మాకొడితే సహించేదిలేదని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నారు. శక్రవారంమండలంలోని జి.కొండారెడ్డిపల్లి ,తోటలచెరువుపల్లి గ్రామ సచివాలయాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.రికార్డుల పరిశీలనలో సచివాలయ సిబ్బంది విధులకు సరిగా హాజరుకావడంలేదని గుర్తించారు.ముఖ్యంగా వి.ఆర్.ఒలు,జూనియర్‌లైన్‌మెన్‌లు సచివాలయాలలో అందుబాటులో వుండడంలేదని వారిపై చర్యలు చేపడతామని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం మూడు గంటలనుండి ఐదుగంటలవరకు స్పందన కార్యక్రమాన్ని తప్పని సరిగా నిర్వహించాలని ఈకార్యక్రమానికి సచివాలయ సిబ్బంది అందరూ హాజరుకావాలన్నారు.పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా ఈవిషయంపై జాగ్రత్త వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఒ కార్యాలయ జూనియర్ సహాయకులు రామకృష్ణారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు శివకుమార్,సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సంపదకేంద్రాల పరిశీలన



**వరికుంటపాడు, అక్టోబర్ 21 ,ప్రభాతవార్తః** చెత్తనుండి సంపద తయారీకేంద్రం ద్వారా గ్రామాలకు నిధులు సమకూర్చుకోవచ్చని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నారు.శుక్రవారం మండలంలోని ఎర్రంరెడ్డిపల్లి ,తోటలచెరువుపల్లి,జి.కొండారెడ్డపల్లి,రామాపురం గ్రామాలలో వున్నటువంటి చెత్తసంపదకేంద్రాలను ఆయన పరిశీలించారు.త్వరితగతిన ఈకేంద్రాలను అందుబాటులోకితెచ్చి వానపాములద్వారా కంపోస్ట్ ఎరువులను తయారుచేయాలన్నారు.తడి,పొడి చెత్తలను వేరుచేసి ఎరువుల తయారీకి ఉపయోగించాలన్నారు.ఈకేంద్రాల పరిసరాలలో మొక్కలు,ఆకుకూరలు,కూరగాయల పెంపకాలను చేపట్టాలన్నారు.ఈకార్యక్రమంలో కార్యలయ జూనియర్ అసిస్టెంటు రామకృష్ణారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు సంపూర్ణ,శివకుమార్,వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పనులను గుర్తించండి



**వరికుంటపాడు, అక్టోబర్21, ప్రభాతవార్తః** జాతీయ ఉపాదిహామీ పదకం 2022,23 ఆర్దిక సంవత్సరానికి చేపట్టబోయే నూతన పనులను గుర్తించాలని ఎ.పి.ఒ శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం వరికుంటపాడు గ్రామ సచివాలయంలో సర్పంచ్ దిలీఫ్‌కుమార్ అధ్యక్షతన గ్రామ సభనునిర్వహించారు.రైతులకు ఉపయోగపడేలా పనులను చేపట్టేవిధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు,టి.ఎ మునెయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పల్లెప్రజలకు ఇంటివద్దే వైద్యసేవలు



వరికుంటపాడు, అక్టోబర్21, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మండలంలోని తోటలచెరువుపల్లి సచివాలయ పరిధిలో 104 వాహనంద్వారా సేవలను అందించారు.ఈఫ్యామిలి డాక్టర్ కార్యక్రమాన్ని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు పరిశీలించి అందుతున్న వైద్యసేలు రోగుల వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైద్యాదికారిణి అయోష,సి.హెచ్.ఒ రాజశేఖరరాజు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల ముంగిటికే మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ సేవలను గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం-2లో రోగి వద్దకే డాక్టర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో రెండు పర్యాయాలు నిర్దేశించిన గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు రోగులకు ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## నూతన సాంకేతిక పద్దతులపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త** : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సాంకేతిక రంగంలో వస్తున్న నూతన అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ముందుకు సాగాలని ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో శుక్రవారం రోబోటిక్ సాంకేతికతపై టెక్ టీమ్ సొల్యూషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోబోటిక్ సాంకేతిక అంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని వాటిని తామే సొంతంతగా తయారు చేసే స్థాయికి రావాలన్నారు. ఇందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అన్ని వేళల్లో అండగా ఉండి కావాల్సిన సహకారాలను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ గైడ్ కె. భారతి, టెక్ టీమ్ సొల్యూషన్స్ ప్రతినిధులు కార్తీక్, శ్రీకాంత్, సుధారాణి, జయశ్రీ, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సంఘం నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం



**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త** : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని రాజేంద్ర నగర్ ప్రాంతంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో శుక్రవారం సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీఎల్‌డీఏ డైరెక్టర్ కె. దినేష్‌రెడ్డి మాట్లాడుతూ పడుగుపాడు పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో మరిన్ని కార్యక్రమాలను పంచాయతీ పరిధిలో చేసేలా దృష్టి పెట్టామన్నారు. ఉపసర్పంచ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజలు కూడా పంచాయతీకి చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 29న తాలూకా యూనిట్ ఎన్నికలు



**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త** : ఏపీజీఈఏ కోవూరు తాలూకా యూనిట్ కార్యవర్గం ఎన్నుకుని మూడు సంవత్సరాలు పూర్తయిందని, దీనికి సంబందించి ఈ నెల 29న ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల అధికారి ఏపీజీఈఏ నెల్లూరు సిటీ అధ్యక్షులు పి. సతీష్ తెలిపారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కోవూరు తాలూకా పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ విషయాన్ని తెలుసుకుని ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలన్నారు.

## గ్రామం సుభిక్షంగా ఉండాలనే తిరుమలకు పాదయాత్ర



**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త** : గ్రామం సుభిక్షంగా ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో కోవూరుకు చెందిన యాదవ మిత్ర మండలి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మహాలక్ష్మమ్మ గుడి నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గంగమ్మ గుడి ధర్మకర్త రమేష్ యాదవ్ మాట్లాడుతూ గత సంవత్సరాలుగా తిరుమలకు ఈ విధంగా పాదయాత్ర చేస్తున్నామని, రైతులు కూడా చల్లగా ఉండాలనే ధ్యేయంతో ఈ పాదయాత్ర కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ మిత్రమండలి సభ్యులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి



**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త** : గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు కూడా పూరి స్థాయిలో సహకరించాలని కోవూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి వి. శివకుమార్ తెలిపారు. కోవూరు మండలం నేతాజీనగర్‌లోని వైకేఆర్అండ్‌కే డిగ్రీ కళాశాలలో క్లీన్ ఇండియా క్యాంపేన్‌లో భాగంగా కోవూరులోని పీఆర్ కాలనీలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి మధుసూదన్‌రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు వాడకం తగ్గించేలా ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. జాన్‌పాల్, డాక్టర్ విజయ, డాక్టర్ కె. లావణ్య, డాక్టర్ శ్యామలారావు, డాక్టర్ కె. శోభారాణి, విద్యార్థులు ఉన్నారు.

## ఈ నెల 23న శ్రీ సత్యసాయి సేవా ఆధ్వర్యంలో 2కే రన్



**నెల్లూరు టౌన్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** శ్రీ సత్యసాయి సేవా సంస్థల భక్తులు, సేవాదళ్ సభ్యులు, విద్యార్థులు కలిసి ఈ నెల 23న 2కే రన్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి సేవా ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు వి.సుధాకర్‌రావు తెలిపారు. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ 2కే రన్ ఆదివారం ఉదయం 7 గంటలకు శ్రీ సత్యసాయి సేవా సమితి, గోమతి నగర్ నుంచి ఎన్టీఆర్ పార్క్ శ్రీహరినగర్ వరకు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఈ కార్యక్రమాన్ని భగవాన్‌బాబా బోధించి, ఆచరించి చూపిన సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే మానవతా విలువలను గురించి ఆచరించడం వలన మానవళి అంతా సమైక్యతతో జీవించడానికి మార్గం ఏర్పడుతుందన్నారు. ప్రతి వ్యక్తి నైతిక విలువలైన దైవ ప్రీతి, పాప భీతి, సంఘనీతులతో జీవితాన్ని కొనసాగించాలన్నారు. ఈ నైతిక విలువలకు ఎప్పుడైతే మానవతా విలువలు తోడవుతాయో అప్పుడే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సనాతన ధర్మానికి మూలాలైన మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథి దేవోభవ అనే వేద వాక్యాలను ప్రస్తుత విద్యార్థులకు బోధించాలన్నారు. విద్యార్థులలో, యువతలో మానవతా విలువలు ప్రబోధించి ఆచరణ వైపు నడిపించుటకు రాష్ట్రవ్యాప్తంగా వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. మన జిల్లాలో 55 విద్యాలయాల నుంచి 3000 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అదేవిధంగా ఈ విలువలతో కూడిన పరుగు అనే కార్యక్రమం ఎంతో మందికి స్ఫూర్తినందించాలని, తద్వారా మానవతా విలువలతో వారు జీవితాన్ని కొనసాగించి సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా యూత్ కోఆర్డినేటర్ పి.శ్రీచైతన్యరెడ్డి, జిల్లా ఐటి కోఆర్డినేటర్ కె.మల్లికార్జునరావు, సమితి కన్వీనర్ కె.శేషగిరిరావు, డి.సురేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయపుపన్నులపై అవగాహనా సదస్సు




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 21 ప్రభాతవార్త** ఆదాయపు పన్నుపై అవగాహన కల్పించేందుకు..ఆదాయపు పన్నుశాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జిల్లా ఆదాయపుపన్నులశాఖ శుక్రవారం నెల్లూరులో అవగాహనా సదస్సు నిర్వహించింది. నెల్లూరురేంజ్ ఆదాయపు పన్నుశాఖ అడిషనల్ కమీషనర్ దుర్గేష్ సుప్రాట్, తిరుపతి రేంజ్ అడిషనల్ కమీషనర్ ఆర్.అనిత, అడిషనల్ కమీషనర్ ఎం.భరద్వాజ, డిప్యూటీ కమీషనర్ డి.ప్రకాశంలు ఈ సమావేశానికి హాజరై వాణజ్యసంస్థల ప్రతినిధులకు, ట్రేడ్ ఆర్గనైజేషన్ ప్రతినిదులకు ఆదాయయపన్నుకు సంబందించిన సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో ఆయా వర్గాల వారు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను 30 రోజులలోగా పరిష్కరిస్తామని ఆదాయపన్నుశాఖ అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇటువంటి అవగాహనా సదస్సులు ఇకనుండి తరచుగా నిర్వహిస్తామన్నారు.

## అంగన్‌వాడీలలో సూపర్‌వైజర్ల పర్యవేక్షణ కరువు



**కలువాయి అక్టోబర్ 21 ప్రభాతవార్త** చిన్నారులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాల్సిన అంగన్‌వాడీ సెంటర్లలో అధి కొరవడందని జడ్‌పిటిసి బులగా కుల అనీల్‌కుమార్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కలువాయి మండలంలోని చింతలాత్మకూరు హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రంలో స్థానిక మహిళా పోలీస్‌లో ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని ఆయన అసహనం వ్యక్తంచేశారు. సూపర్‌వైజర్ల పర్యవేక్షణ కొరవడిందని ఆయన ఆరోపించారు. అదే విధంగా అంగన్ వాడీ కేంద్ర నిర్వాహకురాలు చాలా కాలం నుండి సెంటర్ నిర్వాహణ సక్రమంగా లేదని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రం అపరిశుభ్రంగా ఉండడంతో చూసిన ఆయన చలించిపోయారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకురాలు చాలా కాలం నుండి సెంటర్‌కి రాకపోగా తన పోన్‌కూడా పై అధికారులకు అప్పుజెప్పి ఉన్నదని ఈ విషయాలను ఆయన తెలుసుకున్నారు. సూపర్‌వైజర్లకు తెలిసిన ఈవిషయం పట్టించుకోవడంలేదని, సరైన పర్యవేక్షణ లేకపోవడమే కారణమని, సంబంధిత విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఆయన తెలిపారు. గతంలో కూడా పలు అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించగా సూపర్‌వైజర్ల పర్యవేక్షణ కొరవడందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ పీడి వెంటనే చర్య తీసుకోవాలని ఆయన కోరారు.

## టిడిపి సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ అస్తమయం



**కావలి, అక్టోబరు 21 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్, ప్రముఖ వైశ్య నేత చక్కా నరసింహం శుక్రవారం కావలిలోని ఆయన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. కావలి మున్సిపల్ తొలి చైర్మన్ చక్కా సత్యనారాయణగుప్తా కుమారుడు నరసింహం మృతి చెందడంతో ఒక్కసారిగా పలు వర్గాల వారు ఉలిక్కిపడ్డారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా, టిడిపి పట్టణ అధ్యక్షులుగా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా పలు పదవులు అలంకరించి వాటికి వన్నెతెచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఆపార్టీలోనే కొనసాగుతూ మంచి నాయకుడుగా గుర్తింపు పొందారు. వైశ్య నేతగా పేరు తెచ్చుకున్నారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడుగా చివరి దాకా కొనసాగారు. అందరికి సుపరిచితుడుగా ఆయన పేరు తెచ్చుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన స్వీయ నిధులతో ట్రంకురోడ్డులోని గాంధీ విగ్రహం, పొట్టి శ్రీరాములు విగ్రహం, మాజీ మున్సిపల్ చైర్మన్ చకా సత్యనారాయణగుప్తా విగ్రహాలకు ప్రతినిత్యం పూలమాలలు వేస్తూ ఆ నాయకుల గొప్పతనాన్ని చాటిచెబుతూ ప్రత్యేకతను చాటిచెప్పారు. కరుడుగట్టిన తెలుగుదేశం నాయకుడుగా ఏ ఒక్కరికి లొంగకుండా పార్టీ అభివృద్ధికి పనిచేశారు. ఆయన ఆకస్మిక మరణాన్ని కుటుంబ సభ్యులు, అభిమానులు, టిడిపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు.

## పిచ్చోళ్ల జాబితాలో జంటపక్షులు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్



**ఇందుకూరుపేట అక్టోబర్ 21 ప్రభాతవార్త** మండలంలోని జగదేవిపేట గ్రామంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రతిపక్షాలపైన విరుచుకుపడ్డారు. పిచ్చిళ్లో జాబితలో చంద్రబాబు ,పవన్‌కళ్యాణ్ జంట పక్షులుగా మారిపో యారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు నాయుడు అవక్కులు, చెవాక్కులు మాటాడడాన్ని తీవ్రంగా ఖండించారు. విశాఖపట్టణంలో విమానాశ్రమంలో మం త్రులపైన పవన్‌కళ్యాణ్ అల్లరిమూకలు దాడి చేస్తే దానిని ఖండించలేని అసమర్ధుడని అన్నారు. నవరత్నాలు ద్వారా సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అందరికి అందాయని అన్నారు. తాను పర్యటించిన ఒకే ఇంట్లో నలుగురుకి 22 లక్షలు అందిందని తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశంలోని అనేక కుటుంబాలకు ఆర్థిక సహాయం నేరుగా వారి ఖాతాలలోకి చేరడాన్ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారు కూడా ము ఖ్యమంత్రి పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తాను పర్యటించిన పాటూరు తదితర గ్రా మాలలోటిడిపి జెండా పట్టుకున్న కుటుంబాలకు 2 లక్షల 40 వేల రూపాయాలు ,3లక్షల 70 వేల రూ పాయాలు వారి ఖాతాలలోకి నేరుగా రావడం జరిగిందనిఅన్నారు. రాబోవు ఎన్నికలలో పవన్‌కళ్యా ణ్, చంద్ర బాబునాయుడుకి ప్రజలచేత శృంగభంగం తప్పదని హెచ్చరించారు. నవ్యాంధ్రప్రదేశ్‌కు శాశ్వత ముఖ్య మంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి వుంటారని ఆశాభావం వ్యక్తంచేశారు. డిఎల్‌డిఎ చైర్మన్‌గొల పల్లి విజయ్‌కుమార్, వైకాపా నేతలు బట్టేపాటి నరేంద్రరెడ్డి, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నుడి సేవలో ప్రవాసాంధ్ర దంపతులు



**బిట్రగుంట, అక్టోబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని శుక్రవారం ప్రవాసాంధ్రులు కృష్ణకుమార్ బచ్చు, సంధ్యారాణి దంపతులు దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రవాసాంధ్ర దంపతుల్ని ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, కార్యనిర్వాహణాధికారి రాధాకృష్ణలు ఆలయ మర్యాదలతో స్వాగతంపలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కృష్ణకుమార్ బచ్చు దంపతులు ఇటీవల కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో దేవస్థానంలో అన్నదాన ప్రసాద మండప నిర్మాణానికి, కార్యనిర్వాహణాధికారి కార్యాలయ నిర్మాణానికి స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ తరపున 75 లక్షల రూపాయల నిధుల్ని విరాళం క్రింద అందజేసేందుకు ముందుకు వచ్చిన విషయం విధితమే. పూజా కార్యక్రమాలు అనంతరం విశ్రాంత ఇంజనీర్ గోపీకృష్ణ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి అన్నదాన ప్రసాద మండప నిర్మాణం, కార్యాలయ పరిపాలనా భవన నిర్మాణం నిర్మించే ప్రదేశాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఆనంద్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే వైద్యం ప్రారంభం



**బిట్రగుంట, అక్టోబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి పిహెచ్‌సి పరిధిలోని బోగోలు 2వ సచివాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజల చెంతకే వైద్యం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని డిప్యూటీ డైరెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. ఇకపై ప్రతి సచివాలయం పరిధిలో నిర్ణయించిన తేదిలలో రోగులకు సేవలందించేందుకు 14 రకాల రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని కావలి డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పి.బిజిత చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఎయం సతీష్‌చంద్రగౌడ్, పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సీమాతబాసు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, మాజీ ఎంపిపి పత్రి సులోచనమ్మ, 104 వాహనం వైద్యులు భవ్య, యామిని, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో ఎంయూఎన్ కార్యక్రమం



**నెల్లూరు, అక్టోబరు21 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక నారాయణ గోమతి సిబిఎస్‌ఈ పాఠశాలలో నారాయణగ్రూప్స్ పాఠశాలల ఆద్వర్యంలో ప్రకాశం, నెల్లూరు జోన్‌లలోని 9వ తరగతి చదువుతున్న విద్యార్ధులకు ఎంయూఎన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోభాగంగా విద్యార్ధులకు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధుల్లా మాట్లాలడుతు ఆర్ధిక, సామాజిక, విద్యా, పర్యావరణ, భౌగోళిక పరిరక్షణ, సమతుల్యతలపై మాట్లాడిన తీరు అందరికి విశేషంగా ఆకట్టుకుంది. ఉత్తమ సూచనలు చేసిన విద్యార్ధులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు తమ జిఎం విజయబాస్కర్‌రెడ్డి సౌజన్యంతో జోనల్ స్థాయి విద్యార్ధులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన వారికి ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధీర్, ఇన్‌చార్జ్ విష్ణు, ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు పూర్తి చేయండి

**పెనుబర్తి(రాపూరు)అక్టోబరు 21 ప్రభాతవార్త** మండలంలో నాడు నేడు కార్యక్రమం కింద రెండో విడత మంజురైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాపూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు చెన్నూ బాలకృష్ణరెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం పెనుబర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు ద్వారా రూ.90లక్షలతో అదనపు తరగతి గదులు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన నిర్వహిం చారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులు శ్రద్ధ చూపి మండలంలో నాడునేడు ద్వారా మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈకార్యకరకమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న వైసీపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, బండి తిరుపాల్‌రెడ్డి, మాదమాల శ్రీహరిరెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, ఆనంద్‌రెడ్డి పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటిసిలు వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాలేపాటి



**కావలి, అక్టోబరు 21 ప్రభాతవార్త** కావలి పట్టణ 32వ వార్డు వడ్డిపాళెంలో వేంచేసి వున్న కనకదుర్గమ్మ అమ్మవారిని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు దర్శించుకున్నారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు రథం ప్రారంభోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లపు మోహన్ ఆహ్వానం మేరకు మాలేపాటి శుక్రవారం అమ్మవారి ఆలయానికి వచ్చారు. రథాన్ని ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి, 31వ వార్డు ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, టిడిపి నాయకులు బూచి రవి, గోసు రవి యాదవ్, ఉప్పాల శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



రాపూరు, అక్టోబరు 21 ప్రభాతవార్త త్వరలో జరగబోయే తూర్పు, రాయలసీమ పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్‌ఆర్‌సిపి బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం రాపూరులోని తెలుగుగంగ అతిథి గృహంలో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓర్లను చేర్పించే అంశంపై మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ఈపర్యాయం పట్టభద్రుల నియోజకవర్గం, ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి పార్టీ అభ్యర్థులుగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలను నిలబెట్టడం జరిగిందన్నారు. ఈఎన్నికలకు సంబంధించి గతంలో ఉన్న అన్ని ఓట్లు రద్దు అయిన కారాణంగా ప్రస్తుతం నవంబర్ 7వ తేది లోపు 2019 అక్టోబరుకు మందు డిగ్రీ పూర్తయిన వారిని అలాగే ప్రభుత్వ గుర్తింపు పొందిన హైస్కూలు, కాలేజిల్లో మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న వారిని ఓటర్‌గా నమోదు చేయాలన్నారు. గ్రామాలలో నాయకులు గ్రామంలో ఉన్న పట్టభద్రులను, ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయులను గుర్తించి ఓటర్లుగా చేర్పించాల న్నారు. ఓటరు నమోదు పూర్తి అయిన తర్వాత ఎన్నకల ప్రచారాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈప్రాంత వాసులు కలయినా సోమశిల స్వర్ణముఖి కాల్వపనులు తిరిగి ప్రారంభించేందుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. మద్దెలమడుగు సెంటర్లో ఎన్న పైలాన ప్రాంతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ ఇడ కాంస్యా విగ్రహాన్ని విగ్రహ కమిటీ ఛైర్మన్ రాపూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు చెనున్న బాలకృష్ణారెడ్డి పర్యవేక్షణలో నవంబరు చివరి నాటికి ఏర్పాటు చేస్తామన్నారు. నెల్లూరుజిల్లాలోని రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. తద్వారా ఈప్రాంతంలో ఇంటి నిర్మాణాలకు మార్గం సుగమమవుతుందని ఆయన తెలిపారు. ఈసమావేశంలో ఎంపీపీ చెన్ను బాలకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, వైసీపీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ ముఖ్యనాయకులు పాల్గోన్నారు.

## అక్రమ రవాణకు సిద్దంగా ఉన్న ఎర్రచందనం దుంగలు స్వాదీనం



**రాపూరు, అక్టోబరు 21 ప్రభాతవార్త** అక్రమ రవాణకు సిద్దంగా ఉన్న 11 ఎర్రచందనం దుంగలను శుక్రవారం రాపూరు అటవీరేంజ్ అధికారులు స్వాదీన పరుచుకున్నారు. రాపూరు రేంజ్ పరిధిలోని తెగచర్లబీ ట్, కోటరు పల్లిబీట్ మధ్యలో ఈదుంగలను స్వాదీనపరుచుకున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చిన సమా చారం మేరకు ఈదుంగలు స్వాదీన పరుచుకున్నట్లు వారు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## లౌకిక శక్తి కూటమి ఏర్పాటుకు శ్రీకారం

**కందుకూరు, అక్టోబర్21, ప్రభాతవార్త** కేంద్రంలో బిజేపిని ఓడించడానికి లౌకిక శక్తుల కూటమి ఏర్పాటు దిశగా సిపిఐ ప్రయాణం సాగిస్తుందని ఆపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య అన్నారు. నెల్లూరు జిల్లా కందుకూరులో సిపిఐ కార్యాలయంలోవిస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బిజేపి పాలనలో ప్రజలు సుఖశాంతులతో లేరని పేర్కొన్నారు. నరేంద్రమోధీ పరిపాలన ప్రమాదకారికంగా మారిందన్నారు. పెట్టుబడిదారి వర్గాలకు కొమ్ముకాసే బిజేపీని ఓడించడానికి దేశంలో అన్ని లౌకికభావం కలిగిన పార్టీలు ఒకటై కూటమి దిశగా ఏర్పాటుకానున్నదని ఆయన చెప్పారు. సిపిఐ నాయకులు దామా అంకయ్య, బాలకోటయ్య, బి.సురేష్‌బాబు, టి. మాలకొండయ్య ,బి.ఆది నారాయణ, కె.హరిబాబు, దుర్గాప్రసాద్, వెంకటరావు తదితరులు ఉన్నారు.

## సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు గీతాంజలి విద్యార్థి ఎంపిక



కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బి. మహేష్‌బాబు అంతర్ విశ్వ విద్యాలయాల సౌత్ జోన్ వాలీబాల్ పోటీల్లో అనంతపురం జేఎన్‌టీయూ విశ్వ విద్యాలయం తరపున ఆడేందుకు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం కళాశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకే సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు కేవలం చదువే కాకుండా క్రీడలు, సాంకేతిక అంశాలు ఇతర నైపుణ్యాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పోటీలు ఈ నెల 27వ తేది నుంచి తిరుపతి శ్రీ విద్యానికేతన్ కళాశాలలో జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వై. విజయ శంకర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ అశోక్, తదితరులు ఉన్నారు.

## పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు21 ప్రభాతవార్త** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడ పకూ - మనప్రభుత్వం కార్యక్ర మాన్ని శుక్రవారం 22వడివిజన్ మసీదుసెంటర్ నుండి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్పోరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి

**నెల్లూరురూరల్, అక్టోబరు21 ప్రభాతవార్త** పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి తెలిపారు. శు క్రవారం నగరంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రూ.24లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యం కారణంగా పేదలు ఆర్థికంగా చితికిపోకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తోందనా న్నరు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజారోగ్య పరిరక్షణకు ఎనలేని కృషి చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ సథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏడాదిలోగా రిటైనింగ్‌వాల్ పూర్తి



**నెల్లూరురూరల్, అక్టోబరు21 ప్రభాతవార్త** నగరంలోని జాఫర్‌సాహెబ్ కాలువ రిటైనింగ్‌వాల్ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేయాలని మాజీమంత్రి, సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని 9వడివిజన్‌లో కాలువ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, నగరాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమానికి అధికారులు నిరంతర సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు, అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రొమ్ము కాన్సర్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

**నెల్లూరురూరల్, అక్టోబరు21 ప్రభాతవార్త** రొమ్ము కాన్సర్ వ్యాధి పట్ల అవగాహన అవసరమని నగర పాలకసంస్థ కమిషనర్ హరిత తెలిపారు. శుక్రవారం నగరంలోని మెడికవర్ కాన్సర్ ఇనిస్ట్యూట్, ప్రియదర్శిని లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శక్రవారం సాయంత్రం జాతీయ రహదారి చింతారెడ్డిపాళెం కూడలి వద్ద నిర్వహించిన పింక్‌లైట్‌వాక్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అధికశాతం మహిళలు ఈవ్యాధితో మరణిస్తుండడం విచారకరమన్నారు. యేటా పరీక్షలు చేయించుకుని వ్యాధి రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో మహానగరాలకే పరిమితమైన వ్యాది పరీక్షలు ప్రస్తుతం నగరంలోని మెడికవర్ కాన్సర్ ఇనిస్ట్యూట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలకు అవగాహనా కార్యమ్రాలను చేపడుతోన్న మెడికవర్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఆంకాలజిస్ట్ డాక్టర్ రంగరామన్ మాట్లాడుతూ, దేశంలో సగటున 20మందిలో ఒకరికి వ్యాధి లక్షణాలుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. జీవనశైలిలో మార్పులే వ్యాధి వ్యాప్తికి కారణమన్నారు. 45 ఏళ్ళ మహిళలు డిజిటల్ మామోగ్రామ్ చేయించుకోవాలన్నారు. సెంటర్‌హెడ్ డాక్టర్ గణేష్ నాగిరెడ్డి మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన ఆంకాలజిస్టులు తమ ఇన్స్టిట్యూట్‌లో నిరంతరం అందుబాటులో ఉంటారన్నారు. ముందస్తు పరీక్షలతో వ్యాధి నుండి రక్షించాలన్న ఉద్దేశ్యంతో వాక్‌ను నిర్వహించామన్నారు. ఆరోగ్య భద్రత స్కీంను వినియోగించుకోవాలని కోరారు. వైద్యులు శ్రీవిద్య, ముత్తు, అవినాష్, శ్రేయాస్, ప్రియ, సాయి, ప్రియదర్శిని లైన్స్‌క్లబ్ అధ్యక్షురాలు సువర్ణ, పిఆర్వో చందువర్మ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరుకు భూమిపూజ



**చేజర్ల, అక్టోబర్21, ప్రభాతవార్త:** చేజర్ల మండలం మడపల్లిలో గ్రామ ప్రజల రక్షితమంచినీటి సరఫరాకోసం జలజీవన్‌మిషన్ ద్వారా 9.3లక్షల రూపాయలు మంజూరయ్యాయని వైఎస్‌ఆర్‌సిపి నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ ప్రతినిధి పూనూరు రామ్‌మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మడపల్లిలో శుక్రవారం బోరుకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో ఉన్న నీళ్ళ ట్యాంకు శిథిలావస్థకు చేరుకొనిందని , మంచినీటికోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి స్పందించి 9.3లక్షల రూపాయల నిధులను జలజీవన్‌మిషన్ పథకం ద్వారా మంజూరు చేశారన్నారు. ఈనిధులతో బోరువేసి గ్రామ ప్రజలకు తాగునీటిని సరఫరా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మడపల్లి ఎంపిటిసి సభ్యురాలు పూనూరు భారతి, వైసిపి నాయకులు పూనూరు బాలగంగాధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.